# నిదానంగా అడుగేస్తే స్టాక్స్, రియల్టీ మంచివే

స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం ఓర్పుతో కూడుకున్న వ్యవహారమని అర్థ్‌వేద ఫండ్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ గుప్తా అంటున్నారు. ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టాలంటే, మార్కెట్‌పై అవగాహనతో పాటు క్రమశిక్షణ అవసరమని, చాలా మంది ఇన్వెస్టర్లలో ఇది లేకపోవటంతో వారు తమ జేబులను గుల్ల చేసుకుంటున్నారని గుప్తా వ్యాఖ్యానించారు. ఈక్విటీలతో పాటు రియల్టీ రంగంలో మంచి అవకాశాలున్నాయని ఆయన చెప్పారు. స్టాక్ మార్కెట్, రియల్టీలో పెట్టుబడులు, అవకాశాలు, అర్థ్‌వేద ఫండ్ మేనేజ్‌మెంట్ ఆఫర్ చేస్తున్న పథకాల వివరాలను గుప్తా.. 'బిజినెస్ ప్లస్'కు వివరించారు. ఆ వివరాలు..

- ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే ఇన్వెస్టర్ల కోసం అర్థ్‌వేద ప్రత్యేకమైన పోర్టుఫోలియోను నిర్వహిస్తోంది. ఇన్వెస్టర్ల కోసం స్మార్ట్ బేటా, స్మార్ట్ అల్ఫా పేరుతో ప్రత్యేక స్ట్రాటజీలను అర్థ్‌వేద అందిస్తోంది.
- ఈ స్ట్రాటజీల ప్రకారం నిఫ్టీ 50లో పెట్టిన పెట్టుబడులకు దీర్ఘకాలంలో 25 శాతం వరకు రాబడుల లభించే అవకాశం ఉంది. అల్ఫా ఇండియా 50, అల్ఫా ప్లస్ ఇండియా 10 పేరుతో ఈ ఫండ్‌లను నిర్వహిస్తున్నాం. ఈ స్ట్రాటజీలను ప్రత్యేకంగా వర్ధమాన దేశాల మార్కెట్ల కోసం రూపొందించాం. ఎల్ 50 స్ట్రాటజీ కింద పెట్టే పెట్టుబడులు కూడా ఈ తరహా రిటర్నులను అందిస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలకు చెందిన సూచీలు, ఎస్ అండ్ పి 500, ఎఫ్‌టిఎస్ఇ 100, నిక్కీ, యూరో ఎస్‌టిఒ ఎక్స్‌ఎక్స్50 కోసం ప్రత్యేక ఫండ్‌లను నిర్వహిస్తున్నాం.



వికాస్ గుప్తా

- తొలిసారిగా ఈక్విటీ మార్కెట్లోకి అడుగుపెట్టాలనుకునే వారి కోసం ఎక్స్‌ట్రీమ్ 25 పేరుతో ప్రత్యేకంగా ఫండ్‌ను నిర్వహిస్తున్నాం. ఇందులో 65 శాతం మొత్తాన్ని ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ వచ్చే వాటిల్లో పెట్టనుండగా మిగిలిన 35 శాతం మొత్తాలను మిడ్ క్యాప్, లార్జ్ క్యాప్‌ల్లో పెట్టుబడులు పెట్టనున్నాం.
- వ్యక్తిగత ఇన్వెస్టర్లకు అడ్వైజరీ సేవలందించేందుకు ప్రత్యేకంగా సమర్థ్ పేరుతో కొత్త పథకాన్ని తీసుకువచ్చాం. ఇందులో ఇన్వెస్టర్ సొంతంగా తన అకౌంట్‌ను నిర్వహించుకోవచ్చు.

## రియల్టీ కోసం ఆశా ఫండ్ సిరీస్..

- గృహ ప్రాజెక్టుల్లో ఇన్వెస్ట్‌మెంట్ కోసం ఆశా ఫండ్‌ను అర్థ్‌వేద ప్రారంభించింది. ఈ ఫండ్ కింద 2,000 కోట్ల రూపాయలు సమీకరించాలని చూస్తున్నాం.
- ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని మధ్యాదాయ వర్గాల గృహాల కోసం స్టార్‌ఫండ్ పేరుతో ఒక స్కీమ్‌ను తీసుకువచ్చాం. దీని ద్వారా 1,500 కోట్ల రూపాయలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
- రియల్టీ రంగం కోసం తొలిసారిగా తీసుకువచ్చిన డ్రీమ్ ఫండ్ 1 ఇన్వెస్టర్లకు అద్భుతమైన రిటర్నులను అందించింది. అనుకూల వాతావరణం లేకపోయినప్పటికీ ఇన్వెస్టర్లకు 20 నుంచి 45 శాతం మధ్యలో రిటర్నులు ఇచ్చాయి.